క్లుప్తంగా

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాసరావు



సన్మానిస్తున్న నాయకులు

తల్లాడ: మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గోవిందు శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆయన్ని ఘనంగా సన్మానించారు. నాయకులు పగడాల లచ్చిరెడ్డి, మారెళ్ల మల్లిఖార్జున్‌రావు, తాళ్ల జోసఫ్, వడ్డే రామారావు, ఓబుల సీతారామిరెడ్డి, బొడ్డు వెంకటేశ్వర్‌రావు, కొమ్మినేని శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



వైరారూరల్: మండలంలోని తాటిపూడికి చెందిన బండు వేణుగోపాల్ కాన్సర్‌తో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం పలువురు రూ.15 వేలు ఆర్థిక సాయం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భట్టా పెద్ద భద్రయ్య, మన్నెం సత్యనందం, బండి గోపాలకృష్ణ, నర్సింహారావు పాల్గొన్నారు.

కేవీకే ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ

వైరా: వైరా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 9 వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కేవీకే కో ఆర్డినేటర్ డాక్టర్ సుచరిత అన్నారు. ఈ మేరకు గ్రామాల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ పావని, డాక్టర్ ఫణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలపై శిక్షణ



ముదిగొండ: మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్త్రీ శక్తి భవనంలో మండలంలోని వీవోఏలు, వీఓ అధ్యక్షులకు నగదు రహిత లావాదేవీలపై శనివారం శిక్షణ ఇచ్చారు. రానున్న రోజుల్లో ప్రతీ ఒక్కరు డిజిటల్ పేమెంట్లు చేయాలని సూచించారు. శిక్షణ అనంతరం ఇటీవల బదిలీ అయిన సిబ్బందికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సత్యనారాయణ, సీసీలు అనురాధ, రవి, రామారావు, నాగేశ్వరరావు, సైదులు, సురేఖలు పాల్గొన్నారు.

సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన

సత్తుపల్లిరూరల్: గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం తక్కువ పవర్, అధిక పనితీరుగల వీఎల్ఎస్ఐ ఆర్కిటెక్చర్లలో ట్రెండ్స్, అప్లికేషన్లపై ఆహ్వనిత తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా భీమవరం శ్రీవిష్ణు ఇంజనీరింగ్ కళాశాల ట్రైనర్ డాక్టర్ ఎం.సుమలత మాట్లాడుతూ.. సాంకేతిక అవగాహన పెంపొందించుకోవటమే కాకుండా పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాలను అందించడానికి దోహదపడతాయన్నారు. కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శేషారత్న కుమారి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న సీడీపీఓ

సత్తుపల్లిటౌన్: పోషకాహారంతోనే తల్లీబిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సత్తుపల్లి ఐసీడీఎస్ సీడీపీఓ మెహరున్నీసా అన్నారు. పట్టణంలోని పాతసెంటర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సెక్టార్ స్థాయిలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆడపడుచుల ఆగమనం..

వైభవంగా సాగుతున్న బతుకమ్మ సంబురాలు

- సొంతూళ్లకు వచ్చి సందడిలో పాల్గొంటున్న ఆడబిడ్డలు

సండే స్పెషల్



బతుకమ్మలను పేరుస్తున్న మహిళలు



బతుకమ్మల వద్ద ఆడబిడ్డల సందడి

సత్తుపల్లిటౌన్: తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ.. తరతరాల వారసత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు ఆడబిడ్డలు, యువతుల రాకతో సందడిగా మారాయి. ఏడాదంతా ఎదురుచూసే దసరా పండుగా రాగానే ఎక్కడెక్కడో ఉంటున్న ఆడబిడ్డలు, యువతు, మహిళలు సొంతూళ్లకు వచ్చారు. నిత్యం తీరొక్కపూలతో పేర్చి సాయంత్రం వేళ ఆడిపాడుతున్నారు. సంబురంగా బతుకమ్మ పూలపండగను జరుపుకుంటున్నారు. విద్య, ఉద్యోగ, వృత్తి రీత్యా దూర ప్రాంతాలలో ఉంటున్నవారు, వివాహం జరిగి మెట్టినింటికి వెళ్లిన మహిళలూ పుట్టింటికి చేరుకొని ఈ తొమ్మిదిరోజులు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. బతుకమ్మ పేర్చటంలో పోటీపడుతూ మిగతావారికంటే భిన్నంగా ఉండేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా వారి మనోగతం ఇలా..

చాలా ఇష్టం..



నేను హైదరాబాద్‌లో ఎంబీఏ చదువుతున్నా. పండుగ సెలవులకు ఇంటికి వచ్చా.. చిన్నప్పటి నుంచి అమ్మ, నాన్నమ్మల నుంచి బతుకమ్మలను పేర్చటం నేర్చుకున్నా. బతుకమ్మ ఆడటం, పూలు పేర్చటం చాలా ఇష్టం. ప్రతీరోజు ఒక ప్రత్యేకరోజులాగ గడుస్తూ తొమ్మిదిరోజుల పాటు సందడిగా ఉంటుంది.

– తోట బేబిఅభినయ, సత్తుపల్లి

బతుకమ్మ ప్రత్యేకం..



బతుకమ్మ పండుగ అంటే ఎంతో ప్రత్యేకం. అందరితో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ.. ఆడుతూ ఆనందంగా గడుపుతాం. హైదరాబాద్‌లో చదువుకుంటున్న. ఇక్కడ అన్నిరకాల పూలు అందుబాటులో ఉండటంతో బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చేందుకు పోటీ పడతాం. ఇది మనసంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక.

– వందనపు వర్షిణి, సత్తుపల్లి

స్నేహితులంతా కలుసుకుంటాం..



బతుకమ్మ పండుగను ప్రతీ ఏటా సొంతూరుకు వచ్చి జరుపుకుంటాం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆనందంగా జరుపుకోవటం ఆనవాయితీగా వస్తోంది. ఇతర ప్రాంతాలలో ఉన్న స్నేహితులు ఈ పండక్కి కలుసుకుంటాం. ఈ సారి కూడా పండుగ సంబురాల్లో పాల్గొంటున్నాం.

– వేముల ప్రతిభ, సత్తుపల్లి

ఆనందంగా గడుపుతాం..



బతుకమ్మ వచ్చిందంటే ఇతర ప్రాంతాల్లో ఉన్న స్నేహితులందరం సత్తుపల్లికి చేరుకుంటాం. అందరం కలిసి బతుకమ్మలు పేర్చి పాటలు పాడుతూ.. సందడి చేస్తాం. చిన్నప్పటి నుంచి బతుకమ్మను పేర్చే విధానం నేర్చుకున్నా. స్నేహితులతో కలిసి ఆడుతుంటే ఎంతో ఆనందంగా ఉంది.

– ఆర్.మంజూష, సత్తుపల్లి

నేడు ఎమ్మెల్యే పర్యటన

కారేపల్లి: మండలంలో పలు అభివృద్ధి పనులకు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ చేతుల మీదుగా ఆదివారం (నేడు) శంకుస్థాపనలు చేయనున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భజ్యాతండా నుంచి గిద్దెవారిగూడెం వరకు రూ.80 లక్షల వ్యయంతో నిర్మించే బీటీ రోడ్డు, భాగ్యనగర్‌తండా నుంచి పోలంపల్లి వరకు రూ.1.70 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డులకు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు.

వైభవంగా శ్రీనివాస కల్యాణం



తల్లాడ: స్థానిక హనుమత్ పద్మావతి సమేత వేంకటేశ్వర దేవాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం శ్రీనివాస కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దివి సీతారామచార్యులు, తిరుపతి వేద విశ్వ విద్యాలయం అధ్యాపకులు రొంపిచర్ల వెంకటసత్యనారాయణచార్యుల ఆధ్వర్యంలో కల్యాణ క్రతువు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

నిధులు లేక వెలవెలబోతున్న పంచాయతీలు



మాట్లాడుతున్న వీరభద్రం

వైరా: నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులను స్థానిక ఎన్నికలలో గెలిపించాలని, స్థానిక ఎన్నికలకు సీపీఎం సిద్ధంగా ఉందని, సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శనివారం స్థానిక బోడేపూడి భవన్‌లో డివిజన్ కమిటీ సభ్యుడు తోట నాగేశ్వరరావు అధ్యక్షతన డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లుగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధులు లేక పంచాయతీలు నీరసపడిపోయాయన్నారు. ప్రజా సమస్యలపై స్థానిక సమస్యలపై పోరాడుతున్న సీపీఎం ను ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, మేడా శరాబంధీ, మజీద్, వెంకటరెడ్డి, జయరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి నీటి సమస్య

వేంసూరు: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శనివారం వేంసూరు మండల నాయకులు కలిసి సాగునీటి సమస్యను వివరించారు. అట్లూరి సత్యనారాయణరెడ్డితో పాటు పలువురు నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిలను హైదరాబాద్‌లో తమ చాంబర్లలో కలిసి సమస్యను వివరించారు. సీతారామ ప్రాజెక్ట్‌తో సాగునీరు ఎన్టీఆర్ కెనాల్‌కు వస్తున్నాయని ఆ కెనాల్ నుంచి ఒక కొత్త కాల్వ నిర్మిస్తే ఎర్రగుంటపాడు, కల్లూరు గూడెం, గొల్లగూడెం, వైఎస్ బంజర, గూడూరు, మొద్దులగూడెం, అడసర్లపాడు, బీరావల్లి, రామన్నపాలెం, చిన్న మల్లెల, జయలక్ష్మీపురం, కొండగట్ల, గణేష్‌పాడు, గ్రామాల చెరువులు నిండి మామిడి తోటలు, వరిపొలాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ మేరకు మంత్రి అధికారులతో మాట్లాడారు.

నివాళి

ఎర్రుపాలెం: మండలంలోని పెగళ్లపాడు గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు, కేవీపీఎస్ మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు శనివారం మృతిచెందగా పలువురు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శనరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి

- ఎమ్మెల్యే రాగమయి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరు సంపూర్ణమద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాలకు చెందిన 120 మందికి రూ.37 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి ఇంటికి రెండు, మూడు సంక్షేమ పథకాలు అందించిన ఘనత దక్కిందన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నోచుకోని పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, దొడ్డా శ్రీనివాసరావు, తోట సుజలరాణి, ఎండి.కమల్‌పాషా, గాదె చెన్నారావు, చల్లారి వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, శివవేణు, దోమ ఆనంద్‌బాబు, మారేశ్వరరావు, ఎండి గఫార్‌ఖాన్, మందపాటి ముత్తారెడ్డి పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు పాటించాలి



పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఓ నర్సింహారావు

ఏన్కూరు: పత్తి, వరి పంటల్లో సస్యరక్షణ చర్యలు నిర్వహించాలని వ్యవసాయాధికారి నర్సింహారావు అన్నారు. ఈ మేరకు మండలపరిధిలోని జన్నారంలో పత్తి, వరి పంటలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరిలో మోతాదు మించకుండా యూరియా వాడాలని, అధిక వర్షాలతో పత్తిలో నీరు నిల్వ ఉండకుండా చూడలన్నారు. పత్తిలో ఆకులు ఇటుక రంగులోకి మారిపోవడం మెగ్నీషియం లోపం వలన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నవ్య పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన అమ్మవారికి అఖండ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శనివారం ఆరోరోజు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా నైవేద్యాలు సమర్పించారు. పలుచోట్ల అన్నదానాలు చేశారు.

–సాక్షినెట్‌వర్క్



చింతకాని: నాగులవంచలో దుర్గాదేవికి పూజలు



ఏన్కూరులో..



సత్తుపల్లిటౌన్: శ్రీసరస్వతి ఆలయంలో..



ముదిగొండ: ముత్తారంలో..

ఏడేసి.. పూలేసి.. ఏడు జాములాయే..

బతుకమ్మ సంబురాలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు శనివారం ఏడో రోజు కావడంతో వేపకాయల బతుకమ్మను పూజించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి కోలాటాలు, నృత్యాలతో మహిళలు సందడి చేశారు. బియ్యం పిండిని వేపపండ్లుగా చేసి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర:శ్రీనిధి కళాశాలలో బతుకమ్మ సంబురాలు



కొణిజర్ల: విజయ ఇంజనీరింగ్ కళాశాలలో..



ఎర్రుపాలెం: బనిగండ్లపాడు ఆస్పత్రిలో..



బోనకల్‌లో..



పెనుబల్లి: అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో..



ముదిగొండ: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



సత్తుపల్లిరూరల్: సాయిస్ఫూర్తి కళాశాలలో..

స్థానిక సంస్థల రిజర్వేషన్ల ఖరారు



కల్లూరురూరల్: నాయకుల సమక్షాన డ్రా తీయిస్తున్న సబ్ కలెక్టర్ అజయ్‌యాదవ్

- సత్తుపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలోని 21 పంచాయతీలు, 208 వార్డులకు గాను మహిళా రిజర్వేషన్లు రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో డ్రా ద్వారా ఎంపిక చేశారు. తహసీల్దార్ సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్, నాయకులు ఉన్నారు.
- మధిర: స్థానిక అధికారుల నివేదికల ప్రకారం మధిర ఎంపీపీ, జెడ్పీటీసీ పదవి బీసీ మహిళకు కేటాయించారు. మండలంలోని రెండు ప్రధాన పదవులు బీసీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ చేశారు. అదేవిధంగా మండలంలోని సర్పంచుల రిజర్వేషన్ల వివరాలను అధికారులు తయారు చేసినప్పటికీ అధికారికంగా ప్రకటించలేదు. మండలంలో మొత్తం 27 పంచాయతీలుండగా మండలంలో సిరిపురం, జాలిముడి, మల్లారం, రొంపిమల్ల, సైదల్లిపురం గ్రామ పంచాయతీలు బీసీ మహిళకు, ఇల్లూరు, మాటూరుపేట, ఖమ్మంపాడు, రాయపట్నం, తొండల గోపవరం, వెంకటాపురంలను బీసీ జనరల్, ఎస్సీలకు దెందుకూరు, చిలుకూరు, వంగవీడు, మాటూరు పంచాయతీలు, ఎస్సీ మహిళకు ఆత్కూర్, నిధానపురం, సిద్దినేనిగూడెం, దేశినేనిపాలెం పంచాయతీలను, మహదేవపురం, ఖాజీపురం, నక్కలగరుబు, నాగవరప్పాడు పంచాయతీలను జనరల్, బయ్యారం, అల్లీనగరం, రామచంద్రాపురం పంచాయతీలను జనరల్ మహిళల, మునగాలను ఎస్టీ జనరల్‌కు కేటాయించారు.
- కల్లూరురూరల్: మండలంలోని 23 పంచాయతీలలో రిజర్వేషన్లను ప్రాథమికంగా ఖరారు చేశారు. ఈ మేరకు కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకుల సమక్షంలో లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లను నిర్ధారించారు. అయితే జిల్లా కలెక్టర్ ఆమోదం తర్వాతనే తుది జాబితా విడుదల చేస్తారని తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం మండలంలోని గోకవరం పంచాయతీ ఎస్టీ జనరల్, బత్తులపల్లి ఎస్టీ మహిళ, లింగాల ఎస్సీ జనరల్, కొర్లగూడెం ఎస్సీ మహిళ, చండూరు ఎస్సీ జనరల్, నారాయణపురం ఎస్సీ జనరల్, పైపులు ఎస్సీ జనరల్, యజ్ఞనారాయణపురం ఎస్సీ మహిళ, వెన్నవల్లి ఎస్సీ మహిళ, ముచ్చవరం బీసీ మహిళ, తాళ్లూరు వెంకటాపురం బీసీ మహిళ, పేరువంచ బీసీ జనరల్, చిన్నకోరుకొండి బీసీ జనరల్, ముగ్గు వెంకటాపురం బీసీ మహిళ, మర్లపాడు బీసీ జనరల్, పెద్దకోరుకొండి బీసీ మహిళ, చంద్రుపట్ల బీసీ జనరల్, తెలగవరం బీసీ జనరల్, ఎర్రబోయినపల్లి జనరల్ మహిళ, ఓబుల్‌రావు బంజరు జనరల్ మహిళ, పోచవరం జనరల్ మహిళలకు ప్రాథమిక రిజర్వేషన్లు నిర్ధారించారు. అదే విధంగా ఎంపీటీసీల రిజర్వేషన్లు ముచ్చవరం ఎస్టీ జనరల్, చంద్రుపట్ల ఎస్సీ జనరల్, లింగాల ఎస్సీ మహిళ, మర్లపాడు ఎస్సీ జనరల్, నారాయణపురం జనరల్, చెన్నూరు-1 బీసీ మహిళ, చెన్నూరు-2 బీసీ జనరల్, చిన్నకోరుకొండి బీసీ జనరల్, పేరువంచ బీసీ మహిళ, ఎర్రబోయినపల్లి జనరల్ కేటగిరి, పెద్ద కోరుకొండి జనరల్ మహిళ, బత్తులపల్లి జనరల్‌లకు రిజర్వేషన్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్‌కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్‌డీపీసీ రైల్వే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, డీఎల్‌పీఓ విజయలక్ష్మి, కల్లూరు డివిజన్ ఆఫీసర్ డీపీఓ కరుణశ్రీ, కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు, డివిజన్ పరిధిలోని నాయకులు ఉన్నారు.
- తల్లాడ: మండలంలో 27 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డుల రిజర్వేషన్లను లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. నాయకులతో ఎంపీడీఓ సురేష్‌బాబు, తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో లాటరీ తీశారు.
- వేంసూరు: మండలంలోని 244 వార్డులకు లాటరీ పద్ధతిలో అధికారులు రిజర్వేషన్ ఖరారు చేశారు. అఖిలపక్ష సమావేశంలో మండలంలోని అన్ని పార్టీల నాయకులు సమక్షంలో ఎంపీడీఓ రాజారావు, తహసీల్దార్ మాణిక్‌రావులు రిజర్వేషన్లు వెల్లడించారు.
- చింతకాని: చింతకాని జెడ్పీటీసీ స్థానం జనరల్ కాగా, ఎంపీపీ ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. మండలంలో 14 ఎంపీటీసీ స్థానాల్లో బీసీలకు 6, ఎస్సీలకు 3, జనరల్‌కు 5 రిజర్వ్ అయ్యాయి. ఈ మేరకు కొదుమూరు, నాగులవంచ-1, పాతర్లపాడు స్థానాల్లో బీసీ జనరల్, లచ్చగూడెం, తిమ్మినేనిపాలెం, నాగిలిగొండ స్థానాలు బీసీ మహిళకు, నాగులవంచ-2 ఎస్సీ మహిళకు, నేరడ, ప్రొద్దుటూరు ఎస్సీ జనరల్‌కు, మత్కేపల్లి, రామకృష్ణాపురం, పందిళ్లపల్లి స్థానాలు జనరల్‌కు, చిన్నమండవ, చింతకాని ఎంపీటీసీ స్థానాలు జనరల్ మహిళకు కేటాయించారు. అదేవిధంగా మండలంలో ఉన్న 26 పంచాయతీలు జగన్నాథపురం, కొదుమూరు, పందిళ్లపల్లి, గాంధీనగర్ కాలనీ, నాగులవంచ పంచాయతీలు బీసీ మహిళకు, బస్వాపురం, లచ్చగూడెం, నర్సింహాపురం, నేరడ, రేపల్లెవాడ, వందనం పంచాయతీలు బీసీ జనరల్, రాఘవాపురం, నాగులవంచ రైల్వేకాలనీ, అనంతసాగర్ ఎస్సీ మహిళకు, కోమట్లగూడెం, తిమ్మినేనిపాలెం, తిరుమలాపురం పంచాయతీలు ఎస్సీ జనరల్, ప్రొద్దుటూరు ఎస్టీ జనరల్‌కు, మత్కేపల్లి, నాగిలిగొండ, పాతర్లపాడు, సీతంపేట జనరల్ మహిళకు, రామకృష్ణాపురం, బొప్పారం, చిన్నమండవ, చింతకాని పంచాయతీలు జనరల్‌కు రిజర్వ్‌గా కేటాయించారు.
- కొణిజర్ల: మండలంలోని 27 పంచాయతీల్లో మహిళా రిజర్వేషన్లకు మండల పరిషత్ కార్యాలయంలో లాటరీ నిర్వహించారు. పంచాయతీ వార్డుల సంఖ్యలో 50 శాతం మహిళలకు కేటాయించగా ఎంపీడీఓ ఆర్.ఉపేంద్రయ్య నేతృత్వంలో అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో లాటరీ తీసి మహిళలకు వార్డులు కేటాయించారు. సూపరింటెండెంట్ రవికుమార్, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.